# ఇశ్రాయేలులో రాచిరిక వ్యవస్థ

ఇశ్రాయేలు పొరుగు రాజ్యాలైన అష్షూరు బబులోను ఐగుప్తు కనాసులకు రాజులున్నప్పటి కి క్రీ.పూ.1000 వరకు ఇశ్రాయేలులో రాజు లేడు. అధికారాన్ని నియంత్రించే ప్రభుత్వం లేదు. ఈ కాలానికి ముందు ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు. ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను (న్యాయాధి 21:25) అని యూదు లేఖ నాలు చెబుతున్నాయి. ఈ కాలంలో ఇశ్రాయేలులోని అనేక గోత్రాలు తమకిష్టమైనట్లు స్వేచ్ఛగా మెలిగాయి. శత్రువు దండెత్తినప్పుడు మటుకు, దేవుడు ఏర్పరచుకున్న ప్రత్యేక నాయకులు (న్యాయాధిపతులు) ఈ గోత్రాలను ఏకం చేసి యుద్ధం చేసేవారు. శత్రుదాడు లు ఎక్కువవుతున్న సందర్భంలో ఇశ్రాయేలలులోని అనేకులు తమ మీద ఆధిపత్యం వహించేవారు ఒకరు కావాలనుకున్నారు. చివరకు ప్రజలు తమకు ఒక రాజు కావాలను కున్నారు (1సమూ 8:5).

ఈ కోరిక ఇశ్రాయేలులో అనేక సమస్యలకు కారణమైంది. రాజకీయ పరిస్థితులను చక్క దిద్దగల శక్తిమంతుడైన యోధుడు నాయకుడుగా వుండాలనేదే ప్రజల కోరిక. ఇశ్రాయేలీ యులు సకల జనుల మర్యాద చొప్పున అని అనడంలో దేవునితో తమకున్న ప్రత్యేకమైన సంబంధాన్ని త్రోసి పుచ్చారు. కేవలం ఒక మానవ మాత్రుడు రాజుగా వుండటం కంటే మిన్న గా మోషేకాలం నుంచి ఇశ్రాయేలీయులు దేవుడు ఏర్పరచుకున్న ప్రత్యేక ప్రజగా వున్నారు.

ఇశ్రాయేలు ప్రవక్త చివరి న్యాయాధిపతి సమూయేలు రాజు నేర్పరచుకోవడంలో గల ప్రమాదాలన్నింటి గురించి ఇశ్రాయేలీయులను మందలించాడు (1 సమూ 8:11-18). అయితే, చివరికి సమూయేలు ఈ సమస్యను యెహోవా వద్దకు తీసుకెళ్ళాడు. యెహోవా ఇశ్రాయేలీయులకు రాజు ననుమతించాడు. అయితే, ఈ రాజును దేవుడు ఏర్పరచుకోవాలి. దేవుని అదృశ్యపాలనను ప్రజలు ధృష్టించేలాటా ఈ రాజు పాటుపడఆలి. ఈ విధంగా వారికో రాజు ఏర్పడ్డాడు. అయితే, వారిని పరిపాలించేది మటుకు దేవుడే.

ఇశ్రాయేలులోని రాజరికంవల్ల చేకూరిన మేలుకీడుల గురించి యూదు లేఖనాలు తెలి యజేస్తాయి. ఉదా: మొదటి రాజైన సౌలు పట్టాభిషేకం జరిగిన వెంటనే అతను తాను దేవుని ప్రతినిధినన్న విషయాన్ని మరచిపోయాడు. సౌలు రాచరికం దు:ఖపూరితంగా అతి విషాదంగా ముగిసింది. (1నమూ 15). మరో విధంగా చూస్తే, నమ్మకమైన రాజుకు దావీదు చక్కని దృష్టాంతం. దావీదు విధేయతకు దేవుడిచ్చిన ప్రతిఫలం అతని సంతతివారు ఎప్పటి కీ రాజుగా వుండడం (2నమూ 7).

దావీదు అనంతరం వచ్చిన కొందరు రాజుల దేవునికి లోబడలేదు. ఆయన ఉపదేశాల ప్రకారం పరిపాలించలేదు. తరచుగా యిల్టాంటి రాజులు (అహాబు, మనష్షే) మృత్యువాత బడ్డారు. మరుగనపడి పోయారు. హిజ్కియా యోషీయా లాంటి మరికొందరు తమ శాయశక్తులా దేవుణ్ణి సేవించారు. తమ నాయకత్వానికి తగినట్లుగా చాలా కాలం వారు రాజులుగా కొనసాగారు.

నాలుగువందల సంవత్సరాలుగా కొనసాగిన ఇశ్రాయేలు రాచవ్యవస్థ క్రీ.పూ.721లో ముగిసింది. ఉత్తర రాజ్యాన్ని (ఇశ్రాయేలు) అష్షూరు రాజ్యం జయించింది. దక్షిణరాజ్యమైన యూదాను బబులోనువారు ముట్టడించి రాజైన సిద్కియాను ప్రముఖ పౌరులను చెరగొని పోవడంతో ఇశ్రాయేలులోని రాచరిక వ్యవస్థ అంతర్థామైంది.